# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 20 సెప్టెంబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 99

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## మజ్లిస్ దోస్తీ.. కాంగ్రెస్ స్కెచ్చా..?



3లో..

# తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే

- కోదాడ సభలో ప్రకటనకు మార్మోగిన హర్షధ్వానాలు
- మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించడాన్ని మించిన ఆనందం లేదు
- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగం వచ్చే వరకు అండగా ఉంటాం
- కోదాడలో త్వరలో 'టాస్క్' కేంద్రం: మంత్రి శ్రీధర్‌బాబు
- 350 కంపెనీల ద్వారా 5,725 మంది అభ్యర్థుల ఎంపిక

"పాఠశాలలు, కళాశాలలు నిర్మిస్తాం.. రహదారులు వేస్తాం.. ఎత్తిపోతల పథకాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. కానీ మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించినప్పుడు కలిగే ఆనందం వీటన్నింటికంటే గొప్పది" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.



# మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు జోష్..

### ఇక వరంగల్ టు వరల్డ్ ఫ్లైట్!

హైదరాబాద్, సెప్టెంబర్ 19:

వరంగల్ మామునూరు విమానాశ్రయం కల సాకారమయ్యే దిశగా పనులు జోరందుకున్నయ్. అనుమతులు, భూసేకరణ, టెక్నికల్ సర్వేలు దాటేసి.. నిర్మాణ పనులను 3 ప్యాకేజీల్లో చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సిద్ధమైంది. ఇప్పటికే రెండు ప్యాకేజీల టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. కొత్త ఎయిర్‌పోర్ట్‌కు ఏ పేరు పెడితే బాగుంటదో ప్రజలు సూచించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భూసేకరణ కోసం రాష్ట్ర సర్కారు రూ. 295 కోట్లు కేటాయించడంతో పాటు అవసరమైన భూమిని ఏఏఐకి అప్పగించిందని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ కేవలం విమానాల రాకపోకలకే పరిమితం కాదని.. ఇండస్ట్రీలు, టూరిజం, ఎడ్యుకేషన్, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వేలిలిగా మారుతుందని సీఎం పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎయిర్‌పోర్ట్ కల నెరవేరలేదంటూ రేవంత్ విమర్శలు చేశారు.

## దానం అనర్హతపై.. స్పీకర్ సైలెంట్!

### హైకోర్టు తీర్పు తర్వాత ఖైరతాబాద్‌లో బైపోల్ హీట్..



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంతో తెలంగాణ పాలిటిక్స్‌లో టెన్షన్ పెరిగింది. హైకోర్టు తీర్పుపై స్పందించాలంటూ మీడియా ప్రశ్నించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాత్రం నో కామెంట్ అంటూ సైలెంట్‌గా వెళ్లిపోయారు. శనివారం కోదాడలో మెగా జాబ్ మేళాకు హాజరైన ఆయన.. దానం అనర్హత పిటిషన్లపై ఎలాంటి కామెంట్ చేయలేదు. మరోవైపు దానం నాగేందర్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని క్లారిటీ ఇచ్చారు. ఒకవేళ ఉపఎన్నిక వస్తే పోటీకి రెడీగా ఉన్నానని చెప్పారు. దీంతో ఖైరతాబాద్‌లో బైపోల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది. స్పీకర్ నిర్ణయం, కాంగ్రెస్ తదుపరి వ్యూహంపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# జన్వాడ ఫాంహౌస్ ముట్టడి

- అనుమతులు లేవు, ఫిరంగి నాలా ఆక్రమణ.. కేటీఆర్ బాగోతాన్ని బయటపెడతాం
- 111 జీవో లో అక్రమ నిర్మాణం
- ఆ భూములన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- ఫామ్ హౌస్ అసలు ఓనర్ ఎవరో తేలాలి
- ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



3లో..



# సుప్రీంకోర్టుకు 'దానం'

## అనర్హత వేటుపై పిటిషన్ దాఖలు

పార్టీ ఫిరాయించారన్న కారణంతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే తనకు సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచనలేదని ప్రకటించిన ఆయన అందుకు విరుద్ధంగా శనివారం మధ్యాహ్నం సర్వోన్నత న్యాయస్థానంలో డైరీ నం.58219/2026తో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ప్రతివాదిగా భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు. భారాస ఎమ్మెల్యేగా ఉన్న తాను 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినందుకు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని పేరా 2(1)(ఎ) రెడ్ విత్ ఆర్టికల్ 191(2)కింద తనను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు.

02



### దానం నాగేందర్ అనర్హత.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు

# చెంపపెట్టు

- దానం వ్యవహారం నుంచి ఫిరాయింపుల దాకా.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- దానం నాగేందర్ అనర్హత తీర్పు రెండు పార్టీలకు గుణపాఠమని కిషన్‌రెడ్డి వ్యాఖ్య
- గతంలో వైఎస్ఆర్, కేసీఆర్ హయాంలోనూ ఫిరాయింపులకు ప్రోత్సాహం లభించిందని ఆరోపణ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ అవగాహన ఉందంటూ కేంద్ర మంత్రి విమర్శలు

02

# ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

## దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి

### రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ సవాల్



వనపర్తి, సెప్టెంబర్ 19 : కాంగ్రెస్ నేతలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల తో రాజీనామా చేయించాలని.. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్ని కలకు రావాల న్నారు. శనివారం ఆయన వనపర్తి నియోజకవర్గం పెబ్బేరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారని.. రైతు లకు అన్యాయం జరిగితే ఊరుకో మంటూ తేల్చి చెప్పారు. "ప్రభు త్వాన్ని వదిలిపెట్టేది లేదన్న కేటీ ఆర్.. నీళ్లు ఇవ్వకపోతే గల్లా పట్టుకుని అడుగుతా మన్నారు. తాము తప్పు చేశామని తేలితే చర్యలు తీసుకోండి.. అక్రమాలు జరిగితే ప్రజలకు చూపించి యాక్ష న్ తీసుకోవాలన్నారు. రైతులు వి ద్యుత్, సాగునీటి కష్టాలు చె ప్పుకున్నారు.. ప్రకృతి కావాల్సినన్ని నీళ్ళు ఇచ్చినా

-మిగతా 2 లో..



## ప్రకృతి దోస్తీ.. ప్రగతి దూకుడు!

పర్యావరణాన్ని కాపాడుకుంటూనే ఆర్థికంగా దూసుకెళ్లడంలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ సదస్సులో మాట్లాడుతూ.. పునరుత్పాదక ఇంధనం, క్లీన్ ట్రాన్స్‌పోర్ట్, నీటి సంరక్షణలో దేశం వేగంగా ముందుకెళ్తోందన్నారు. 12 ఏళ్ల క్రితం కేవలం 2 గిగావాట్లుగా ఉన్న సోలార్ సామర్థ్యం ఇప్పుడు 160 గిగావాట్లకు పైగా పెరిగిందన్నారు.

# '84 టీఎంసీల లెక్క ఎక్కడ?'

### కృష్ణా జలాలపై హరీశ్‌రావు ఫైర్..

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు తీసుకున్నామన్న ఉత్తమ్ ప్రకటనను తప్పుబట్టిన హరీశ్‌రావు
- కల్వకుర్తి ద్వారా ఇప్పటివరకు 8 టీఎంసీలు ఎత్తిపోశారని వ్యాఖ్య
- మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు వినియోగిస్తే తెలంగాణ 216 టీఎంసీలకే పరిమితమైందని వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నేటి ప్రస్థానం): కృష్ణా జలాల వినియోగం విషయంలో తెలంగా ణకు నష్టం జరుగుతోందంటూ బీఆర్ఎస్ సీని యర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభు త్వంపై విమర్శలు గుప్పించారు. నీటి లభ్యత ఉన్నప్పటికీ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఎత్తిపోతల పథకాలను వినియోగించుకోవడం లేదని ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీశై లం జలాల వినియో గంపై అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించిన గణాంకాలను హరీశ్‌రావు ప్రశ్నిం చారు. ప్రస్తుత సంవత్సరంలో శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని తెలంగాణ వినియోగిం చిందన్న ప్రకటన వాస్తవ పరిస్థితులకు సరిపో వడం లేదని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపో తల పథకం ద్వారా ఇప్పటివరకు

-మిగతా 2 లో..

# సంపూర్ణ మద్య నిషేధంతో నష్టాలే ఎక్కువ



### కల్తీ మద్యం తాగడం వంటివాటికి దారితీస్తుంది : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : సంపూర్ణ మద్య నిషేధం అసలు సమస్యను పరిష్కరించకపోగా ఇతరత్రా అనేక కష్టనష్టాలకు కారణమవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. అక్రమ సారా వ్యాపారాలు, కల్తీలు, దొంగచాటు రవాణాలు, రహస్యంగా మద్యం తాగడం వంటివాటికి ఇది దారితీస్తుందని హెచ్చరిం చింది. ప్రభుత్వాలు పన్ను రాబడులను

మిగతా 2 లో

వేగుచుక్క

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మీరే పేరు చెప్పండి

(మొదటిపేజీ తరువాయి)

వరంగల్ ప్రాంతానికి కొత్త విమానాశ్రయం రూపంలో మరో కీలక మౌలిక వసతి అందుబాటులోకి రానుంది. మామునూరులో నిర్మించనున్న ఎయిర్‌పోర్టుకు ఎలాంటి పేరు పెట్టాలన్న అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల ముందుకు తీసుకొచ్చారు. పరిశ్రమల విస్తరణ, పర్యాటక రంగం అభివృద్ధి, విద్యా అవకాశాలు, ఉద్యోగ కల్పనతో పాటు పెట్టుబడులకు ఇది కీలక అనుసంధాన కేంద్రంగా మారుతుందని సీఎం పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణకు ఈ ప్రాజెక్టు మరో ముఖ్యమైన మౌలిక వసతిగా నిలుస్తుందని తెలిపారు. ఇక విమానాశ్రయ నిర్మాణాన్ని ఏఏఐ మూడు విభాగాలుగా చేపట్టనుంది. తొలి దశలో 953 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎయిర్‌పోర్టు ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టనున్నారు. తదుపరి దశలో రన్‌వే, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు. చివరి ప్యాకేజీలో ప్రయాణికుల టెర్మినల్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, అగ్నిమాపక కేంద్రం, విద్యుత్ సంబంధిత సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులకు సుమారు రూ. 213.59 కోట్ల వ్యయాన్ని అంచనా వేశారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను నవంబర్‌లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం డిసెంబర్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మొత్తంగా మామునూరు విమానాశ్రయం నిర్మాణ పనులు ముందుకు సాగుతున్న నేపథ్యంలో దానికి పేరును సూచించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది. వరంగల్ చారిత్రక, సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రతిబింబించేలా ప్రజలు పేర్లను సూచించనున్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలను పరిశీలించిన అనంతరం విమానాశ్రయానికి తుది పేరును ప్రభుత్వం ఖరారు చేయనుంది.





## సుప్రీంకోర్టుకు 'దానం'



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : ఎమ్మెల్యే అనర్హత విషయంలో స్పీకర్ తీసుకొనే నిర్ణయాలను న్యాయస్థానాలు సమీక్షించడానికి వీల్లేదన్నది ఆయన ప్రధాన వాదన. సభ లోపల సభ్యుడి వ్యవహారం ఆధారంగానే స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ సభ వెలుపల సభ్యుడి ప్రవర్తన గురించి అంటే తను మరోపార్టీ తరపున పోటీచేసినట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే అది స్పీకర్ పరిధిలోకి రాదన్నారు. ఈవిషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయం సరైందే కాబట్టి అందులో ఆర్టికల్ 226 కింద హైకోర్టు జోక్యం చేసుకోకూడదన్నారు. సభ వెలుపల సభ్యుడి ప్రవర్తనతో సభ లోపలి వ్యవహారాలకు ప్రత్యక్షంగా సంబంధం లేదని, అందుకే స్పీకర్ ఆర్టికల్ 191(1)(2) కింద ఆ రెంటినీ వేర్వేరుగా చూసి నిర్ణయం తీసుకున్నారన్నారు. తాను భారాస సభ్యత్వాన్ని వదులుకోలేదని, అలాగే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని చెప్పారు. మెడలో 3 రంగుల కండువా వేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌లో చేరినట్లు కాదన్నారు. ఇందులో



## '84 టీఎంసీల లెక్క ఎక్కడ?'

(మొదటిపేజీ తరువాయి)

సుమారు 8 టీఎంసీల నీరు మాత్రమే తరలించారని పేర్కొన్నారు. కల్వకుర్తి పథకానికి సంబంధించిన ఐదు మోటార్లలో రెండింటినే నడుపుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. మరోవైపు పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదని విమర్శించారు. నీరు, విద్యుత్ సామర్థ్యం అందుబాటులో ఉన్నప్పటికీ సాగు అవసరాలకు నీటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కృష్ణా నదీ జలాల వినియోగానికి సంబంధించిన గణాంకాలను ప్రస్తావిస్తూ, గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీలను ఉపయోగించుకోగా తెలంగాణ వినియోగం 216 టీఎంసీల వద్దే ఉందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణా నీటి వినియోగం అత్యల్పంగా నమోదైన కాలంగా 2024--25ను ఆయన పేర్కొన్నారు. అయితే ఈ సంఖ్యలు హరీశ్‌రావు మీడియా సమావేశంలో ప్రస్తావించిన గణాంకాలుగా పలు వార్తా సంస్థలు పేర్కొన్నాయి. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడు, వెలిగొండ మార్గాల ద్వారా కృష్ణా జలాలను తరలించుకుపోతోందని కూడా హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణకు అందుబాటులో ఉన్న నీటిని ముందుగానే వినియోగించుకోవడంతో పాటు రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి పరిస్థితులను కారణంగా చూపకుండా నీటి నిర్వహణలో జరిగిన లోపాలపై దృష్టి పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## సంపూర్ణ మద్య నిషేధంతో నష్టాలే ఎక్కువ

(మొదటిపేజీ తరువాయి)

కోల్పోవడంతో పాటు మద్య నిషేధం అమలుకు భారీగా ఖర్చుపెట్టాల్సి వస్తుందంటూ పలు నిదర్శనాలను ప్రస్తావించింది. కల్తీమద్యం సమస్యను నివారించేందుకు గాను ఔషధేతర తయారీదారులకు విక్రయించే మిథనాల్‌కు రంగు, చేదు రుచిని జోడించాలన్న మహారాష్ట్ర ప్రభుత్వ నిబంధనను శుక్రవారం కొట్టివేస్తూ వెలువరించిన తీర్పులో జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ కె.వినోద్‌చంద్రన్ ధర్మాసనం ఈ విషయాలను పేర్కొంది. కల్తీమద్యం మరణాల నివారణకు గాను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పలు సూచనలు చేసింది. "రంగు, రుచిని మార్చడం వల్లకానీ, అందుబాటులో లేకుండా చేయడం వల్ల కానీ మద్యం తాగాలన్న తీవ్రమైన తృష్ణను వ్యసనపరులు వదులుకోలేరు. దీనికి బదులుగా ఎక్సైజ్ చట్టాలను బలోపేతం చేసి మద్యం రవాణా, నిల్వ, తయారీపై కఠిన నియంత్రణలను అమలుచేయడం ఉత్తమం. మిథనాల్‌కు రంగు, చేదు రుచిని జోడించాలన్న మహారాష్ట్ర నిబంధనలు ఔషధేతర ఉత్పత్తిదారుల పరిశ్రమలను దెబ్బతీస్తాయి. మిథనాల్ విక్రయాలు, సరఫరాపై గట్టి నియంత్రణ చర్యలు అవసరం. మహారాష్ట్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నిబంధనలు రాజ్యాంగబద్ధంగా, సహేతుకంగా లేవు" అని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

(మొదటిపేజీ తరువాయి)



రైతులకు సాగునీరు లేదు" అని కేటీఆర్ పేర్కొన్నారు. "ఉమ్మడి రాష్ట్రంలో ఏడు మెగా వాట్ల సామర్థ్యం ఉండేది. 24 వేల మెగా వాట్లకు విద్యుత్ సామర్థ్యం పెంచినం. అత్యల్పంగా కృష్ణా నీళ్లను తెలంగాణ వాడుకుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ముప్పై శాతం కంటే ఎక్కువ నీళ్లు వాడుకున్నాం. పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్ట్‌లుగా మార్చినం. ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. వరద వస్తుందంటే వెంటనే నీళ్లు మళ్లించే వాళ్లం. చెక్ డ్యామ్‌లు, చెరువులు నింపి పాలమూరులో నీళ్లు ఇచ్చాం. రెండు సబ్ స్టేషన్‌లకు రైతులతో కలిసి వెళ్లాం. అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావట్లేదని రైతులు చెప్తున్నారు. లో వోల్టేజ్, తరచూ కట్ చేయడంతో మోటార్లు కాలిపోతున్నాయని అంటున్నారు. నీళ్లు, కరెంట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేకపోతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విద్యుత్ కష్టాలు, తాగునీటి కష్టాలు ఉన్నాయని చెప్తున్నారు. అన్ని ఉన్నప్పటికీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉంది" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జన్వాడ ఫాంహౌస్‌కు అనుమతుల్లేవ్

(మొదటిపేజీ తరువాయి)



తెలిపారు. అప్పుడు ఈ ఫాంహౌస్‌లో నాటి మంత్రి కేటీఆర్ ఉంటున్నారని ప్రదీప్‌రెడ్డి స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. అంతేకాకుండా.. జన్వాడ భూములు సత్యం రామలింగరాజు బినామీ కంపెనీ శతభిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుమీద ఉన్నాయని చెప్పారు. అయితే సత్యం కుంభకోణం బయటపడిన తర్వాత..సత్యం ఆస్తులతోపాటు శతభిష కంపెనీ ఆస్తులు, ఆ కంపెనీకి చెందిన 6లక్షల షేర్లపై ఈడీ, ఐటీ శాఖలు నిషేధం విధించాయని పేర్కొన్నారు. కానీ, ఐటీ ట్రైబ్యునల్‌లో కేసులుండగానే భూములను బదలాయించారన్నారని ఆరోపించారు. జన్వాడలోని సర్వే నంబర్లు 301, 311, 313లోని భూములను కేటీఆర్ బాల్యమిత్రుడికి చెందిన డీఎన్‌బీ కంపెనీకి బదిలీ చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. డి.రాజేశ్ అనే వ్యక్తి సత్యం రామలింగరాజు కుమారుడికి సన్నిహితుడని, అతని పేరిట ఉన్న కంపెనీకి బదిలీ చేశారని అన్నారు. ఈడీ, ఐటీ కేసుల్లో ఉన్న 13 ఎకరాలను ఎలా? ఎందుకు? రిలీజ్ చేశారనేది బయటపడాలన్నారు. ప్రదీప్‌రెడ్డికి ఈ భూమి ఎలా బదిలీ అయిందో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలన్నారు. భూమి బదిలీపై ఈడీ, ఐటీ శాఖలు హైకోర్టుకు ఎందుకు వెళ్లలేదని పశ్నించారు. ఇది ముమ్మాటికీ కేటీఆర్‌కు చెందిన ఫాంహౌసేనని, ప్రదీప్‌రెడ్డి కేటీఆర్ బినామీ అని అన్నారు. ఐటీ, ట్రైబ్యునల్ కోర్టులో ఉన్న 13 ఎకరాల భూముల బదిలీ ఎలా జరిగిందన్నారు. ఇందులో ప్రదీప్‌రెడ్డి పేరిట 4 ఎకరాలు ఉండగా, కేటీఆర్ భార్య శైలిమ పేరిట 3.02 ఎకరాలు, కేటీఆర్ అత్త శశిరేఖ పేరిట 4 ఎకరాల భూమి ఉందని తెలిపారు. లీజ్ అగ్రిమెంట్ ఉంటే ఆ పత్రాలను ఎందుకు చూపడం లేదని నిలదీశారు. జీవో 111 పరిధిలో ఫిరంగి నాలాను ఆక్రమించి భారీ కాంక్రీట్ భవనాన్ని అక్రమంగా నిర్మించారని అన్నారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్..అక్రమంగా నిర్మించిన ఎలా ఉన్నారని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ ఎవరి పేరిట ఉందో

## ఇక అప్పులపైనే ఆధారపడం

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**న్యూఢిల్లీ:** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, ఇతర కీలక ప్రాజెక్టుల కోసం ఇకపై ప్రైవేటు పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్‌ను భారీగా సమీకరించే నమూనా వైపు రాష్ట్రం దృష్టి సారిస్తోందని చెప్పారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్కను తగ్గించడానికి, వయబిలిటీ గ్యాప్ పూడ్చడానికి ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తామన్నారు. ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యాలు (పీపీపీ), గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ మార్గాలను మరింత బలోపేతం చేస్తామని భట్టి వివరించారు. దేశాన్ని 2047 నాటికి అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగుతున్న వికసిత్ భారత్ ప్రయాణంలో తెలంగాణ కీలక భూమిక పోషిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 2025--26 నాటికి తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 17.82 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం ఇది 10.7 శాతం వృద్ధి అని.. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేశామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ సగటు రూ. 2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండి రూ. 4,18,931కి చేరిందని భట్టి గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వివరించారు. రాష్ట్ర సమతుల్య అభివృద్ధి కోసమే క్యూర్, ప్యూర్, రేర్ అనే ప్రత్యేక నమూనాను అమలు చేస్తున్నట్లు భట్టి వివరించారు. అలాగే దేశంలోనే తొలి నెట్--జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా 30 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి వెల్లడించారు. రాష్ట్ర యువతే తెలంగాణ అసలైన బలమని భట్టి పేర్కొన్నారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. సామాజిక భద్రత, మెరుగైన వైద్యం, మహిళా సాధికారతతో కూడిన సమ్మిళిత అభివృద్ధే రాష్ట్ర విధానమని భట్టి వివరించారు.

## యూపీఐ వద్దు.. నగదు మాత్రమే చెల్లించండి

- దుకాణాల్లో దర్శనమిస్తున్న బోర్డులు
- యూపీఐ చేస్తే అదపను చార్జీలు చెల్లించాలంటూ కండీషన్




**న్యూఢిల్లీ :** కేంద్రం తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోమని, నగదు మాత్రమే తీసుకుంటామని కొందరు వ్యాపారులు బోర్డులు పెడుతున్నారు. ఒకవేళ యూపీఐ పేమెంట్ చేస్తే అదనంగా చెల్లించాలంటున్నారు. దిల్లీ శివారులోని ఘజియాబాద్‌లో ఈ తరహా బోర్డులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. పెద్ద వ్యాపార సంస్థలు, ఇ-కామర్స్ సంస్థలతో (పీ2ఎం) చేసే రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి దీనిని అమలు చేయనున్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదనపు ఖర్చును భరించేందుకు వారు ఇష్టపడటం లేదు. ఎండీఆర్ అమల్లోకి వచ్చిన తర్వాత వీలైనంత వరకు నగదునే చెల్లించాలని పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేసేవారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు.



## దానం నాగేందర్ అనర్హత.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చెంపపెట్టు

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

- దానం వ్యవహారం నుంచి ఫిరాయింపుల దాకా.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- దానం నాగేందర్ అనర్హత తీర్పు రెండు పార్టీలకు గుణపాఠమని కిషన్‌రెడ్డి వ్యాఖ్య
- గతంలో వైఎస్ఆర్, కేసీఆర్ హయాంలోనూ ఫిరాయింపులకు ప్రోత్సాహం లభించిందని ఆరోపణ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ అవగాహన ఉందంటూ కేంద్ర మంత్రి విమర్శలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 :** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల అంశం మరోసారి రాజకీయ దుమారం రేపుతోంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర మంత్రి, బీజేపీ నేత జి.కిషన్‌రెడ్డి ప్రస్తావిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల తీర్పుతో ఏర్పడిన రాజకీయ సమీకరణాలను మార్చేందుకు పార్టీ మార్పులను ప్రోత్సహించడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ పాలన సమయంలో ఎమ్మెల్యేల పార్టీ మార్పులకు ప్రోత్సాహం లభించిందని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులకు శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు ఇచ్చారని ఆయన విమర్శించారు. దానం నాగేందర్ వ్యవహారాన్ని ప్రస్తావించిన కిషన్‌రెడ్డి.. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి గెలిచిన ఆయన అనంతరం కాంగ్రెస్‌లో చేరారని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారని పేర్కొన్నారు. ఇదే అంశంపై బీజేపీ నేతలు న్యాయపోరాటం చేయడంతో హైకోర్టు తాజాగా ఆయనపై అనర్హత వేటు వేసిందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలపైనా కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. భూవ్యవహారాలు, అవినీతి ఆరోపణల విషయంలో ఇరు పార్టీల మధ్య పోటీ నెలకొందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక ఆరోపణలు చేసినప్పటికీ, ఇప్పటివరకు వాటిపై కఠిన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య రాజకీయ అవగాహన ఉందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం రాజకీయ విమర్శలు చేసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్‌కు కాంగ్రెస్ లోక్‌సభ టికెట్ ఇవ్వడానికి కారణాలేమిటో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులపై తాజాగా హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య విమర్శలు మరింత తీవ్రం అవుతున్నాయి. దానం నాగేందర్ వ్యవహారంలో హైకోర్టు స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి ఆయన శాసనసభ స్థానాన్ని ఖాళీగా పరిగణించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. రాబోయే ఎన్నికలను ఎదుర్కొనేందుకు బీజేపీ పూర్తిగా సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు, రాజకీయ విధానాల ఆధారంగా ఎన్నికల బరిలోకి దిగుతామని పేర్కొన్నారు.

వేగుచుక్క

# వినాయక నిమజ్జనోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

**శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ**

**ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు ఆదేశం**





నిజామాబాద్, సెప్టెంబర్ 19

: ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ శనివారం గణేష్ శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని, నందిపేట మండలం ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని, ఆర్మూర్ లోని గుండ్ల చెరువును కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా గుంతలు పడిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగానే భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయకుల బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు.

కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ అలీ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ, రవాణా, విద్యుత్, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి ఉత్తమ్



కోదాడ/హైదరాబాద్, సెప్టెంబర్ 19:

తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోదాడలో శనివారం నిర్వహించిన భారీ మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ ప్రకటన చేయగానే సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది.గత లోక్‌సభ ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు లభించిన భారీ ఆధిక్యమే ఈ ప్రాంతంలో పార్టీకి ఉన్న ప్రజాబలానికి నిదర్శనమని ఉత్తమ్ పేర్కొన్నారు. లక్షకు పైగా మెజారిటీ సాధించడంలో ఈ రెండు నియోజకవర్గాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.

అనంతరం మెగా జాబ్‌మేళా ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందుబాటులోకి తీసుకురావడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు."పాఠశాలలు, కళాశాలలు నిర్మిస్తాం.. రహదారులు వేస్తాం.. ఎత్తిపోతల పథకాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. కానీ మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించినప్పుడు కలిగే ఆనందం వీటన్నింటికంటే గొప్పది" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.మెగా జాబ్‌మేళాకు దాదాపు 365 కంపెనీలను ఆహ్వానించగా, సుమారు 350 కంపెనీలు స్పందించి కోదాడకు వచ్చాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లను తయారు చేసే తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ వంటి బహుళజాతి సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, వాటికి పెద్ద సంఖ్యలో ఇంజినీర్లు అవసరమవుతున్నారని చెప్పారు. అయితే కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, మునగాల వంటి ప్రాంతాలకు చెందిన ఇంజినీరింగ్ పట్టభద్రులు ఆ సంస్థలను నేరుగా సంప్రదించే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు."మన యువత కంపెనీల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉంటే, కంపెనీలనే యువత వద్దకు తీసుకురావాలి. యువత, పరిశ్రమల మధ్య నేరుగా అనుసంధానం కల్పించాలనే ఆలోచనతోనే ఈ మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశాం" అని ఉత్తమ్ తెలిపారు.తాను, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి దశాబ్దాలుగా ఏర్పరచుకున్న పరిచయాలను ఉపయోగించి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడామని చెప్పారు. పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్‌తోపాటు ఇతర ప్రభుత్వ సంస్థలు కూడా కంపెనీలను కోదాడకు తీసుకురావడంలో సహకరించాయని వివరించారు.హైదరాబాద్‌కు దూరంగా, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న కోదాడకు వందలాది కంపెనీలను రప్పించడం సాధారణ విషయం కాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతోపాటు ఖమ్మం ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఈ అవకాశంపై అవగాహన కల్పించేందుకు పత్రికలు, టెలివిజన్, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించామని చెప్పారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూఆర్ కోడ్‌లను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

జాబ్‌మేళా విజయవంతానికి కృషి చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ, పరిశ్రమల శాఖ, సింగరేణి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంతోనే తమ బాధ్యత ముగిసిపోదని ఉత్తమ్ స్పష్టం చేశారు. "ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నా కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలి. ఈరోజే ఉద్యోగం వచ్చినా, పరిశీలించి తరువాత అవకాశం కల్పిస్తామని కంపెనీ చెప్పినా మేము ఫాలోఅప్ చేస్తాం. యువతకు ఉద్యోగం లభించే వరకు అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.కోదాడతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఉత్తమ్, 32 సంవత్సరాల క్రితం 1994లో తొలిసారిగా ఇక్కడి నుంచే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు.కోదాడలో త్వరలో 'టాస్క్' కేంద్రం

కోదాడలో త్వరలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్---'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ కేంద్రం లక్ష్యమని తెలిపారు.

మెగా జాబ్‌మేళాలో మాట్లాడిన శ్రీధర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అనంతరం మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.

జాబ్‌మేళాలో పాల్గొన్న 350కి పైగా కంపెనీలు దాదాపు 5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఎంపిక చేయడం గొప్ప విజయమని శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి వారం రోజులుగా నిరంతరం శ్రమించిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, సుమారు 700 మంది వాలంటీర్ల సేవలను ప్రశంసించారు.

ప్రభుత్వం ఒక్కటే ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని, ప్రైవేటు రంగం కూడా ముందుకొచ్చి ఉపాధి అవకాశాల కల్పనలో కీలక పాత్ర పోషించాలని కోరారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ తదితర విద్యార్హతలు కలిగిన యువతకు పరిశ్రమలు విస్తృత అవకాశాలు కల్పించాలన్నారు.వందలాది కంపెనీలను గ్రామీణ యువత వద్దకు తీసుకొచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొనేలా ఉత్తమ్ వ్యక్తిగతంగా పలుమార్లు సంప్రదింపులు జరిపారని చెప్పారు.ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి విజ్ఞప్తి మేరకు కోదాడలో వీలైనంత త్వరగా 'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కేంద్రం స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించే ప్రధాన వేదికగా మారడంతోపాటు వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు.ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న యువత వాటిని తమ జీవిత ప్రయాణంలో తొలి అడుగుగా భావించాలని శ్రీధర్‌బాబు సూచించారు. నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ కష్టపడి పనిచేయాలని కోరారు. ప్రస్తుతం ఉద్యోగాలు పొందిన వారిలో కొందరు భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, తిరిగి కోదాడకు వచ్చి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# మాధవ నగర్ ఆర్వోబి వద్ద.. నరకాన్ని తలపిస్తున్న రోడ్డు.

**సైడ్ రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం.**

**నిత్యం ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు.**

**పట్టించుకోని కాంట్రాక్టర్, అధికారులు.**



వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

మాధవ నగర్ ఆర్వోబి వద్ద రోడ్డు నరకాన్ని తలపిస్తున్నాయి. ఆర్వోబి పనులు సంవత్సరాల తరబడి నత్తనడకన సాగుతుండగా నగర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం కాంట్రాక్టర్ సైడ్ రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వల్ల వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు పడ్డప్పుడు ఏది గుంటో, ఏదిరోడ్డు తెలియక వాహనాలు గుంటల్లో దిగబడిపోయి, ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. అసలు నిజామాబాదులో పాలకులు అధికారులు ఉన్నారా లేదా అనే సందేహం కూడా ప్రజలకు కలుగుతుంది.

**నగరానికి ప్రధాన రహదారి...**

హైదరాబాద్, కామారెడ్డి తో పాటు వివిధ గ్రామాల నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రధాన రహదారి ఇదే.. దీనితో నిత్యం వందలాది మంది టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు ఈ రోడ్డు మీదుగా వస్తూ, పోతూ ఉంటారు. ఆర్వోబి పనుల కోసం కొన్ని నెలల నుండి బస్సులను బైపాస్, కంటేశ్వర్ మీదుగా నగరానికి వస్తూ, పోతున్నాయి. వినాయక్ నగర్ మీదుగా నగరంలోకి వచ్చే కార్లు, బైక్లు, ఆటో వాళ్ళు మాధవనగర్ వద్ద రోడ్ల దుస్థితికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడపోటీల్లో విజేతలకు సన్మానం.

## - పాల్గొన్న నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్.







వేగుచుక్క న్యూస్, ఆర్మూర్:

నలంద హైస్కూల్‌లో ఇటీవల నిర్వహించిన 70వ ఆర్మూర్ అర్బన్ మండల స్థాయి క్రీడోత్సవాల విజేతలకు శనివారం బహుమతులను అందించారు. క్రీడోత్సవాల్లో జూనియర్, సబ్ జూనియర్స్ కొక్కో, వాలీబాల్, కబడ్డీ మరియు ఆర్థెటిక్స్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్ సత్కరించారు. మూడు రోజులపాటు నలంద స్కూల్లో నిర్వహించిన 70వ ఎస్ జి ఎఫ్ అర్బన్ మండల్ లెవెల్ గేమ్స్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యేక సహాయక సహకారాలు అందించిన ఉపాధ్యాయులను, డ్రైవర్లను, క్లీనర్లును, వంట మనుషులను, ఆయాలను మరియు విద్యార్థులను అందరి సమక్షంలో నలంద యాజమాన్యం అభినందనలు తెలుపుతూ, సన్మానించారు. ఈ క్రీడా పోటీల్లో విద్యార్థుల మెరుగైన ప్రతిభకు కారణమైన పిఇటీ అంజాద్ ను నలంద యాజమాన్యం అభినందించారు.

# జన్వాడ ఫాంహౌస్ ముట్టడి

రంగారెడ్డి/మణికొండ, సెప్టెంబర్ 19 :



రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వివాదాస్పద జన్వాడ ఫాంహౌస్ కేటీఆర్ అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఎటువంటి అనుమతులు లేకుండా, జీవో 111 నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫిరంగి నాలాను ఆక్రమించి ఈ ఫాంహౌస్‌ను నిర్మించారని, ఈ అంశంపై జులై నెలలో 'హైడ్రా' నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. శనివారం ప్రజాభవన్ నుంచి కాంగ్రెస్ ఎంపీలు చామర్ల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేల రాజేంద్ర రెడ్డి, నవీన్ యాదవ్ బృందం ప్రత్యేక బస్సులో జన్వాడ ఫాంహౌస్ పరిశీలనకు బయలుదేరింది. అయితే, ఫాంహౌస్ వద్ద "నో ట్రెస్పాస్" (అనుమతి లేనిదే ప్రవేశం లేదు) బోర్డు ఉండటంతో పోలీసులు కాంగ్రెస్ నాయకులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో నేతలు లోపలికి వెళ్లకుండానే, వెలుపల ఉన్న ఫిరంగి నాలాతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి వెనుదిరిగారు.

భూమి బదిలీపై సంచలన ఆరోపణలు- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అక్కడే మీడియాతో మాట్లాడుతూ జన్వాడ ఫాంహౌస్ భూముల వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. ఈ భూములన్ని

సత్యం కంపెనీ భూములు అని, సత్యం రామలింగరాజుకు చెందిన శతభిష కంపెనీ భూముల్లోనే ఈ ఫాంహౌస్ నిర్మించారు. ప్రజలను మోసం చేసిన కేసులో ఈడీ ఈ కంపెనీ ఆస్తులు, షేర్లను అటాచ్ చేసి బ్లాక్ లిస్టులో పెట్టిందని చెప్పారు. మొత్తం 13 ఎకరాల భూమి మార్పులు చేర్పుల పై విడుదలపై అనుమానాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. కేసు ఐటీ ట్రిబ్యునల్ కోర్టులో ఉండగా, జన్వాడలోని సర్వే నంబర్లు 301, 311, 313లోని 13 ఎకరాల భూమిని మాత్రం 2014-15లో అనూహ్యంగా రిలీజ్ చేశారని తెలిపారు.

ఆ భూమి

నేరుగా ప్రముఖుల

పేర్ల మీదకి రాకుండా ముందుగా 'డీఎస్పీ మేనేజ్మెంట్ కన్సల్టెంట్' కంపెనీకి, ఆ తర్వాత సత్యం రామలింగరాజు కుమారుడి సన్నిహితుడైన డి. రాజేశ్‌కు, అతని నుంచి ప్రదీప్ రెడ్డికి బదిలీ అయిందని వివరించారు. ప్రదీప్ రెడ్డి ఈ భూమిని కేటీఆర్‌కు లీజ్‌కు ఇచ్చానని చెబుతున్నప్పటికీ, వారి మధ్య ఎలాంటి లీజ్ అగ్రిమెంట్ లేదని ఆరోపించారు. ప్రస్తుతం సర్వే నంబర్ 301లో 3.02 ఎకరాల భూమి కేటీఆర్ సతీమణి శైలిమ పేరు మీద, 0.18 గుంటల భూమి ఆయన అత్త పాకాల శశిరేఖ పేరు మీద ఉందని స్పష్టం చేశారు.

**భాజపా కేంద్ర నాయకత్వానికి సవాల్**

ఈడీ అటాచ్ చేసిన కంపెనీకి చెందిన భూముల్లో ఈ 13 ఎకరాలు మాత్రమే ఎలా విడుదల అయ్యాయో, దానిపై ఐటీ శాఖ కోర్టుల్లో ఎందుకు సవాలు చేయలేదో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సమాధానం చెప్పాలని చామల డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ పెన్షనర్స్ ఆందోళన.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్



: కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ నేషనల్ కోఆర్డినేషన్ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ మరియు ఫోరమ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఇచ్చిన మూడురోజుల దేశవ్యాప్త ధర్నా కార్యక్రమంలో భాగంగా మూడవ రోజైన శనివారం బిఎస్ఎన్ఎల్ సంచార్భవన్ గాంధీ చౌక్ లో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎనిమిదవ వేతన సవరణ సంఘం టర్మ్స్ ఆఫ్ రికార్డ్స్ లో పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ లేకపోవడాన్ని, అలాగే పెన్షన్ కమ్యూనికేషన్ 10 సంవత్సరాల 8 నెలలకే చెల్లించాలని ఆలిండియా పోస్టల్ అండ్ ఆర్ఎంఎస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు.

**ఇవిఎల్ నారాయణ మాట్లాడుతూ,**

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు 2017 జనవరి నుండి అమలు కావలసిన పే రివిజన్ మరియు పెన్షన్ రివిజన్ ఇంతవరకు అమలు చేయకపోవటాన్ని తీవ్రంగా ఖండిస్తూ, బిఎస్ఎన్ఎల్ లాభనష్టాలకి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ,ప్రభుత్వ విధానాల వల్లే బిఎస్ఎన్ఎల్ నష్టాల్లోకి వెళ్లిందని , బిఎస్ఎన్ఎల్ కి అవసరమైన సమయంలో ఆధునిక సాంకేతిక పరికరాలను అందించడంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమైనందువలనే మొబైల్ , డేటా రంగంలో వెనుకబడిపోయిందని అందువల్లనే ప్రజలకు నాణ్యమైన 4జి, 5జి సర్వీసులు అందించలేకపోయిందని,అదే ప్రైవేటు ఆపరేటర్లకు ఆధునిక సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసుకోవడంలో ప్రభుత్వాలు సహకరించినందున ప్రైవేట్ ఆపరేటర్లు లాభాల బాటలో ఉన్నారని, అందువల్ల బిఎస్ఎన్ఎల్ కు వచ్చిన నష్టాలను కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించి 20 సంవత్సరాలుగా పే రివిజన్,పెన్షన్ రివిజన్ లేకుండా ఉన్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు మరియు పెన్షనర్స్ కు వెంటనే పే రివిజన్, పెన్షన్ రివిజన్ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు హాజరై ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ధ్వంసం చేస్తూ ప్రైవేట్ వారికి కారు చౌకగా అమ్మివేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ ఉండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. దీనికి కారణం చట్టసభల్లో ఉద్యోగులు పెన్షనర్ల తరఫున మరియు ప్రజల తరఫున ప్రశ్నించే వాళ్ళు లేకపోవటమే కారణమని రానున్న ఎన్నికల్లో ప్రజల సమస్యలపై పోరాటాలు చేసే వారిని చట్టసభలకు పంపాలని కోరారు. అలాగే 19 సెప్టెంబర్ 1968 సమ్మెలో పాల్గొని అనేక కష్టనష్టాలను అనుభవించిన పోస్టల్ మరియు ఆర్ఎంఎస్ లో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులను సన్మానించడం జరిగింది.

# 'రామాయణ' ఇంగ్లిష్ వెర్షన్ నిడివిలో మార్పు



రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి జంటగా నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'రామాయణ'. ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ఇంగ్లిష్ వెర్షన్‌కు సంబంధించి ప్రస్తుతం నెట్టింట ఓ చర్చ జరుగుతోంది. హిందీ వెర్షన్‌తో పోలిస్తే ఇంగ్లిష్ వెర్షన్ నిడివి దాదాపు 30 నిమిషాలు తక్కువగా ఉండనుందని టాక్. విదేశీ ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఇంగ్లిష్ వెర్షన్‌లో పలు మార్పులు చేశారట. అక్కడ విడుదలయ్యే చిత్రంలో అసలు పాటలే ఉండవని తెలుస్తోంది. అలాగే కొన్ని సన్నివేశాలకు కూడా కత్తెర వేసినట్లు సమాచారం. సాధారణంగా భారతీయ ప్రేక్షకులు మూడు గంటలకు పైగా నిడివి ఉన్న సినిమాలను, మధ్యలో వచ్చే పాటలను ఆదరిస్తారు. కానీ, అంతర్జాతీయ ప్రేక్షకులకు ఆ శైలి అంతగా నచ్చకపోవచ్చనే ఉద్దేశంతోనే నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇటీవలే వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రంలోని తొలి పాట 'జయ జయ రామ్' విడుదలై విశేషంగా ఆకట్టుకుంది. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ పాటను అర్జిత్ సింగ్, శ్రేయా ఘోషల్ ఆలపించారు. ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు. నమిత్ మల్హోత్రా, యశ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ దీపావళికి 'రామాయణ-పార్ట్ 1' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# కోలీవుడ్‌లోకి కేతిక శర్మ..

టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో ప్రేక్షకులను పలకరించినప్పటికీ, ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయిన అందాల భామ కేతిక శర్మ. 'రొమాంటిక్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత 'లక్ష్య', 'రంగరంగ వైభవంగా', 'బ్రో' వంటి పలు సినిమాల్లో నటించి గ్లామర్‌తో మెప్పించారు. అయితే బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆమెకు సరైన హిట్ దక్కలేదు. దీంతో టాలీవుడ్‌లో కొద్దిగా విరామం తీసుకున్న ఈ సుందరి, ఇప్పుడు తన అదృష్టాన్ని కోలీవుడ్‌లో పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'మీసయ్య మురుక్కు-2' సినిమాతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. టాలెంటెడ్ ఆర్టిస్ట్ ఆది నటిస్తూ స్వయంగా డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో కేతిక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. గతంలో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ సినిమాకు ఇది సీక్వెల్‌గా వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో.. సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతుండగా, కేతిక తాజాగా మీడియాతో ముచ్చటించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తమిళంలో తనకు ఇదే మొదటి సినిమా అని చెబుతూ కేతిక తన ఆనందాన్ని పంచుకున్నారు. తనకు తమిళం కొంతవరకు అర్థమైనా, మాట్లాడటం మాత్రం పూర్తిగా రాదని తెలిపారు. అయితే ఆ భాషపై పట్టు సాధించేందుకు తాను ఏకంగా నెల రోజుల పాటు ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం తాను తమిళ తరగతులకు హాజరవుతున్నానని, ఈ లెర్నింగ్ ప్రాసెస్ తనకు అద్భుతమైన అనుభవాన్ని ఇస్తోందని చెప్పారు. తమిళనాడు ప్రజల ఆదరణ గురించి మాట్లాడుతూ ఆమె ఎమోషనల్ అయ్యారు. అక్కడి ప్రజలంటే తనకు చాలా ఇష్టమని, తాను చెన్నైకి వెళ్లిన ప్రతీసారి అక్కడి ప్రేక్షకులు, కోలీవుడ్ నటీనటులు తనకు ఇచ్చిన స్వాగతం మరువలేనిదని తెలిపారు. అక్కడ తనకు కేవలం అపారమైన ప్రేమ, ఆప్యాయత మాత్రమే దొరికాయని, అందుకు తాను ఎంతో కృతజ్ఞురాలినని చెప్పారు. తమిళ పరిశ్రమతో తన మనసు పూర్తిగా మమేకమైపోయిందని, ఇక్కడి వాతావరణం చూస్తుంటే తన సొంత ఇంట్లో ఉన్నట్లే ఉంటుందని కేతిక చెప్పుకొచ్చారు.



# థ్రిల్ పంచే.. తుడక్కమ్

రివ్యూ




మోహన్‌లాల్ తనయ విస్మయ వెండితెరకు పరిచయమవుతూ కీలక పాత్రలో నటించిన చిత్రం 'తుడక్కమ్'. మీనూ (విస్మయ మోహన్‌లాల్) తల్లి చిన్నప్పుడే చనిపోవడంతో తండ్రి రవి బాల చంద్రన్ (సాయికుమార్) అన్నీ తానై పెంచుతాడు. తనకు కాళ్లు లేకపోయినా కుమార్తెకు అండగా నిలబడతాడు. మార్షల్ ఆర్ట్స్‌లోనూ శిక్షణ ఇప్పిస్తాడు. ఒకవైపు ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే.. మరోవైపు అదే ఊళ్లో చిన్న పిల్లలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తూ ఉంటుంది మీనూ. వీఆర్‌వోగా పనిచేస్తున్న తండ్రి రవిని ఓ స్థలానికి సంబంధించి అనుమతులు ఇవ్వాలని కొందరు బెదిరిస్తుంటారు. ఒకరోజు కాంపిటేటివ్ ఎగ్జామ్ రాయడానికి స్నేహితురాలు ప్రియతో కలిసి వెళ్లిన మీనూ మిస్సవుతుంది. దీంతో తండ్రి రవి పోలీసులను ఆశ్రయిస్తాడు. అంతా కలిసి మీనూను వెతకడానికి బయలుదేరతారు. మరి మీనూ ఏమైంది? ఎలా మిస్సయింది? పోలీసుల కనిపెట్టారా? ఆమెకు ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

### ఎలా ఉందంటే..

సినీ వారసులు వెండితెరకు పరిచయమవుతున్నారంటే ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. పైగా మోహన్‌లాల్ వంటి విలక్షణ నటుడి కుటుంబం నుంచి వస్తుండటంతో అంచనాలు ఉంటాయి. అందుకు తగినట్లే ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలతో పాటు, సందేశాన్ని మేళవించి తీర్చిదిద్దిన చిత్రమే 'తుడక్కమ్'. '2018' బ్లాక్‌బస్టర్ మూవీని తీసిన జుడే ఆంథోని జోసెఫ్ 'సర్వైవల్ థ్రిల్లర్'గా తాజా చిత్రాన్ని తీర్చిదిద్దడంలో చాలా వరకూ విజయం సాధించారు. అయితే, కథావస్తువు చాలా చిన్నది కావడం, అనవసర పాటలు, మలయాళ చిత్రాల్లో నెమ్మదిగా సాగే కథాగమనం వంటికి ఈ సినిమాకు స్పీడ్ బ్రేకర్స్‌లా మారడంతో మరింత థ్రిల్ పంచాల్సిన మూవీ ఓకే అనిపిస్తుంది. మీనూ, ఆమె తండ్రి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కథను ఆరంభించిన దర్శకుడు మెయిన్ పాయింట్‌కు రావడానికి చాలా సమయం తీసుకున్నాడు. బహుశా విస్మయ మొదటి చిత్రం కావడంతో ప్రేక్షకుడు ఆమె నటనను స్వీకరించడానికి సమయం తీసుకుని ఉంటాడు. ఎప్పుడైతే మీనూ ఫోన్ స్విచ్ఛాఫ్ అయి, అందుబాటులో లేకుండా పోతుందో అప్పటి నుంచి కథలో ఉత్కంఠ మొదలవుతుంది. ఇక్కడి నుంచి సాగే పోలీస్ ఇన్వెస్టిగేషన్ ఆద్యంతం ఆసక్తికరంగానే ఉంటుంది. ఇటువైపు పోలీసు ఇన్వెస్టిగేషన్ చూపిస్తూనే సమాంతరంగా మీనూకు ఏమైందో చెబుతూ కథగమనాన్ని నడిపించిన తీరు ప్రేక్షకుడికి అరటిపండు వలిచి పెట్టినట్లు అర్థమయ్యేలా చెప్పే ప్రయత్నం చేశారు. విరామ సమయానికి మీనూని ఇంటికి చేర్చి, ఊహించని ఓ ట్విస్ట్ ఇస్తాడు దర్శకుడు. అక్కడి నుంచి కథ, కథనాలు రివెంజ్ డ్రామాగా మారుతాయి. 'నిజం పెదవి దాటేలోపు.. అబద్ధం ప్రపంచమంతా చుట్టి వస్తుంది' అన్నట్లు మీనూకి ఎదురైన పరిస్థితులను చుట్టు పక్కల వాళ్లు చూసే కోణం, సామాజిక మాధ్యమాల్లో జరిగే చర్చ నేటి పరిస్థితులకు చక్కగా అద్దం పడుతుంది. మహిళల విషయంలో జరిగే చిన్నతప్పును కూడా బయట ఎలా ప్రచారం చేస్తారన్న అంశాలను బాగా చూపించారు. ఇక్కడ మోహన్‌లాల్‌ను తీసుకొచ్చి, సందేశం ఇచ్చే ప్రయత్నం చేశాడు దర్శకుడు. ముఖ్యంగా మహిళలు తమ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించి నిలబడినప్పుడే ముందుకెళ్లగలరన్న ధైర్యాన్ని నింపుతూ సాగే ఆయా సన్నివేశాలు, యాక్షన్ ఎపిసోడ్ అలరిస్తాయి. పతాక సన్నివేశాల్లో విస్మయ యాక్షన్, తనను అంతం చేయడానికి వచ్చిన వారిని కట్టడి చేసే సన్నివేశాలు థ్రిల్ పంచుతాయి. ముఖ్యంగా ఇటీవల వచ్చిన 'బ్లాస్ట్' ఛాయలు కనిపించినా, మహిళా సాధికారత ప్రధాన ఇతివృత్తంగా ఆయా సన్నివేశాలను తీర్చిదిద్దిన విధానం బాగుంది.



# విజయ్‌తో నటించడం అదృష్టంగా భావిస్తున్నా: మమితా బైజు

యూత్‌లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న ఈ మలయాళ బ్యూటీ మమిత బైజు, దళపతి విజయ్ కాంబోలో వచ్చిన మూవీ 'జననాయగన్'. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లను సాధించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఈ భారీ చిత్రంలో విజయ్ కూతురిగా నటించిన మమిత, తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన నటనతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. తాజాగా, ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మమిత బైజు.. కోలీవుడ్ తలపతి విజయ్‌తో కలిసి పనిచేసిన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాలో భాగం కావడం తన అదృష్టమని, ఎందుకంటే తాను మొదటి నుంచి విజయ్‌కి వీరాభిమానినని ఆమె మనసులోని మాట బయటపెట్టారు. సినిమా విడుదలైన తర్వాత కూడా తాము పలుమార్లు ఫోన్ ద్వారా మాట్లాడుకున్నామని, ఆ సందర్భంగా తాను ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసినట్లు మమిత తెలిపారు. షూటింగ్ సెట్‌లో విజయ్ ప్రవర్తన గురించి చెబుతూ ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అంత పెద్ద సూపర్ స్టార్ అయినప్పటికీ, ఆయనలో గర్వం అస్సలు ఉండదని.. సెట్‌లో అందరితోనూ చాలా ఆప్యాయంగా, స్నేహపూర్వకంగా మెలిగేవారని చెప్పారు. ముఖ్యంగా తనతో మాట్లాడేటప్పుడు ఆయన ఒక సీనియర్ హీరోలా కాకుండా, తన వయసు వారితో లేదా ఒక మంచి స్నేహితురాలితో మాట్లాడినట్లుగా ఎంతో సాధారణంగా ఉండేవారని ఆమె గుర్తుచేసుకున్నారు. దాంతో ఆయనతో కలిసి పనిచేస్తున్నంత సేపు తనకు ఏమాత్రం టెన్షన్ కలగలేదని, ఎంతో కంఫర్టబుల్‌గా అనిపించిందని వెల్లడించారు. ఎవరైనా సరే విజయ్‌ను చాలా సులభంగా కలవవచ్చని, ఆయన సాదాసీదా స్వభావం తనను ఎంతగానో ఆకట్టుకుందని మమిత ప్రశంసించారు. అంతటి మహానటుడిని కలవడం, ఆయనతో కలిసి నటించే అరుదైన అవకాశం దక్కడం తన సినీ కెరీర్‌లోనే అత్యుత్తమ క్షణాలని మమిత బైజు ఆనందంగా పంచుకున్నారు.